TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

**"టిఆర్‌సి–చర్చ–125**

**"తెలంగాణ వ్యవసాయరంగ సంక్షోభం–రుణాల మాఫీ పరిష్కారం"**

హైదరాబాద్, 07.06.2014:

**తెలంగాణ రిసోర్స్ సెంటర్** ఆధ్వర్యంలో శనివారం 'చంద్రం' భవన్‌లో **"తెలంగాణ వ్యవసాయరంగ సంక్షోభం–రుణాల మాఫీ పరిష్కారర"** అనే అంశంపై 125వ చర్చా కార్యక్రమం జరిగింది. ఈ చర్చలో ప్రొ॥ ఎ. జానయ్య, హెడ్ ఆఫ్ అగ్రికల్చరల్ బిజినెస్ మేనేజ్‌మెంట్, మరియు బోర్డ్ మెంబర్, ఆచార్య ఎన్‌జిరంగా యూనివర్సిటీ, శ్రీ కన్నెగంటి రవి, అసోసియేటెడ్ ఎడిటర్, తొలకరి, శ్రీ కిరణ్ విస్సా, ఎపి కన్వీనర్, రైతు స్వరాజ్య వేదిక, హైద్రాబాద్, శ్రీ బి. కొండల్ రెడ్డి, ఫీల్డ్ కో–ఆర్డినేటర్, కేరింగ్ సిటిజన్స్ కలెక్టివ్.....వక్తలుగా పాల్గొన్నారు. ఈ చర్చ కార్యక్రమానికి తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఛైర్మన్ అధ్యక్షత వహించారు.

రైతు దేశానికి వెన్నుముకగా, పట్టుకొమ్మగా గ్రామాలు ఉండాలని తెలంగాణ ప్రజానీకం కోరుకున్నారు. నిజమైన భూమి పుత్రుడు రైతుగా ఉన్నాడు. నిజమైన రైతు నిజాయతీగా చిరగని వస్త్రం అయిన భూమిని వ్యవసాయానికే కేటాయిస్తూ వ్యవసాయ రంగాన్ని నమ్ముకుని ఉన్నాడు. సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగానికి కేవలం సబ్సిడీలు, రుణ మాఫీలతో మాత్రమే పరిష్కారం లభిస్తుందా? అనేది ప్రశ్న. ఎందుకంటే రైతుకు నీటి వనరులు లేవు. కల్తీ లేని విత్తనాలు, ఎరువులు దొరకడం లేదు. సమాజంలో ఉన్న ప్రతి వ్యక్తీ రైతును మోసం చేయాలని చూస్తున్న సందర్భం. ఈ పరిస్థితుల్లో రైతుకు కావలసినది ఏమిటి? వీటితోపాటు మరోవైపు కౌలుదారుల సమస్యల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఎందుకంటే సబ్సిడీలు కానీ, రుణమాఫీలుగానీ కేవలం భూమి ఉన్నవాళ్ళకు మాత్రమే లభిస్తాయి తప్ప, కౌలుదారులకు కాదు. రైతులకిచ్చే హామీలలో కౌలుదారులు లేరు. అటువంటపుడు కౌలుదారుల సమస్యలు పట్టించుకునేవారు ఎవరు? మొత్తం దేశంలోని రైతాంగం నిర్లక్ష్యానికి గురయింది. ఇక తెలంగాణకు వస్తే ఇక్కడ భారతదేశంలో విలీనం కాకముందే సాగునీరు ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకున్న ప్రాంతం తెలంగాణ. 20 కత్వాలు ఏర్పాటు చేసుకుని భూమిని సాగుచేసుకున్న అనుభవాలు తెలంగాణలో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన తర్వాత తెలంగాణకు ప్రయోజనాలు చేకూర్చే ఏ ప్రాజెక్టులూ పూర్తి కాలేదు. 1960 వరకూ సస్యశ్యామలంగా ఉన్న పాలమూరు ఇవాళ దేశంలోనే ఎక్కువమంది ప్రజలు వలస పోయే జిల్లాగా మారింది. ఏది ఏమైనా ఎట్టకేలకు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా ఉన్న టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి తెలంగాణ పునర్నిర్మాణం కోసం ఎన్నికల ముందు ప్రకటించిన ప్రణాళికను అమలు చేయడంలో భాగంగా మొదలుపెట్టిన రైతు రుణాల మాఫీ విషయంలో ప్రభుత్వం తీరు రైతులను బాధించింది. ఎందుకంటే తెలంగాణలో రైతు ఆత్మహత్యలు జరిగిన కుటుంబాలు చాలా ఉన్నాయి. వారంతా చాలా అప్పుల్లో కూరుకుపోయి ఉన్నారు. అవన్నీ కూడా సం॥ ముందు తీసుకున్నటువంటి రుణాలు. కాబట్టి ఈ పథకం వారికి వర్తించకుండ ఉన్నది. అటువంటి వాటిని దృష్టిలో పెట్టుకుని పథకాలను రూపొందించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. తెలంగాణలో ఎక్కువగా బ్యాంకుల నుండి కాకుండా ప్రైవేటు వ్యక్తుల నుండి, ప్రైవేటు వ్యక్తుల నుండి ఎక్కువగా అప్పులు తీసుకుంటారు. ఈ రుణమాఫీ పథకం ద్వారా వాళ్ళకు ఒరిగేది ఏమీ లేదు. అలాంటి వాళ్ళ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. తెలంగాణలో రైతులు ఎక్కువగా అప్పుల పాలయ్యేది బోర్లు వెయ్యడం ద్వారానే. ఎందుకంటే ఇక్కడ కెనాల్స్ లేని కారణంగానే ఈ పరిస్థితి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని తెలంగాణను సస్యశ్యామలం చేయడానికి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేసి రైతులకు సాగు నీరు అందించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కాబట్టి తెలంగాణ పునర్‌నిర్మాణం కోసం ఏర్పడిన ప్రభుత్వాలు ఇచ్చిన

**TELANGANA RESOURCE CENTRE**

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

హామీలైనా 1. వ్యవసాయానికి 8 గం॥ల ఉచిత విద్యుత్తు అందించాలని, రైతులకు 24 విద్యుత్తు సరఫరా చేయాలని , పంపు సెట్లపై విధించిన సర్ చార్జీలు రద్దు చేయాలని, కల్తీ లేని నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వమే అందించాలని, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలని ఆదుకుని, వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. ఇవన్నీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పార్టీ ఇచ్చిన హామీలే. వాటన్నింటినీ చిత్తశుద్ధితో అమలు చేయాలని వక్తలు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కెవి నర్సింగరావు, ఎస్ ఆశాలత, కృష్ణ, మాలిక్, శివరాములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజేంద్రప్రశాద్, పిట్టల శ్రీశైలం, ఎర్రమళ్ళ రాములు, సాంబరాజ్, వెంకటేశ్వర్లు, కెఎల్ఎన్ రావు, బోనాల ప్రకాష్, రవీందర్ మొ॥వారు పాల్గొన్నారు.

**బోనకుర్తి సోమేశ్వర్**
**టిఆర్సి**